www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 22 ఏప్రిల్ 2025


## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003


## అత్యధిక ధర పలికిన తులం పసిడి




# ₹ బంగారం 1,00,000

కలంజ్యోతి, హైదరాబాద్ : బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు (పన్నులతో కలిపి) చేరింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలి సారి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య పోరు, డాలర్ బలహీన పడడం వంటి కారణాలతో మదుపర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ విపణిలో ఔన్సు పసిడి సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దాన్ని అనుసరించి దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకున్నది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతున్నది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతున్నది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతున్నది. అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్‌స్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఝార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## 8 మంది మావోయిస్టుల హతం

రూ. కోటి రివార్డ్ మావోయిస్టు ప్రయాగ్ మాంఝీ హతం !

2లో





- జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- కొత్త ఆవిష్కరణలకు కలిసి పని చేద్దాం
- ఒసాకా ఎక్స్‌పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్




5లో

## బంగారు భవిష్యత్ లక్ష్యంగా

# ముందుకుసాగుదాం





## రోడ్డు ప్రమాదంలో హెచ్‌ఎం మృతి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్:** వెల్దండ మండల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలకపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపుశెట్టి శ్రీనివాసులు (61) దుర్మరణం చెందారు. ప్రమాదానికి సంబంధించిన వివరాల్లోకెళ్తే.. అచ్చంపేట మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు తెలకపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు తన కారులో వెళుతున్నారు. ఈ క్రమంలోనే వెల్దండ సమీపంలో కారు కల్వర్టును వేగంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాసులుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి అంబులెన్స్ లో శ్రీనివాసులును కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు. కానీ ఆయన ప్రాణాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయాల్సి ఉండగా వేసవి సెలవుల కారణంగా ఈ నెల 17న పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాలు జరుపుకున్నారు. ప్రస్తుతం విధులకు హాజరు కావడానికి వస్తూ ప్రధానోపాధ్యాయుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్, పలువురు ఉపాధ్యాయులు కల్వకుర్తి ఆస్పత్రికి చేరుకుని నివాళులర్పించారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ఈ మేరకు వెల్దండ ఎస్ఐ కురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పాఠశాలకు ప్రయోగశాల పరికరాల అందజేత

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 202425 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు గణితం, భౌతిక, రసాయన శాస్త్రానికి సంబంధించినటువంటి ప్రయోగశాల పరికరాలు, సోషల్ స్టడీస్ కు సంబంధించిన గ్లోబులు, చార్టులు హెచ్‌ఎం ప్రేమలతకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులకు సైన్సు, గణితం, సోషల్ సబ్జెక్టుకు సంబంధించిన పరికరాలు ఉపయోగకరంగా ఉన్నాయని, రాబోయే విద్యార్థులకు తోడ్పడుతాయన్నారు. ఈ పరికరాలు పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర, ఆర్.రమణారెడ్డి, ఎస్.మధుసూదన్ రావు, ఎం.మంజుల, ఐ.ప్రదీప్ రెడ్డి, ఎం.లత, పి.అనిల్ కుమార్, పి.సునీత, సి.హెచ్.పుష్పలత, ఎ.కవిత, పి.స్వప్న, సీహెచ్. సంపత్ రావు, వి.సరిత, ఎ.సత్తయ్య, ఫయాజ్ మొహమ్మద్, ఎస్.సుజాతదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఝార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

### 8 మంది మావోయిస్టుల హతం







**రాంచీ :** ఛత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లతో సతమతమౌతున్న మావోయిస్టులకు ఝార్ఖండ్ లో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఝార్ఖండ్ లోని బొకారో జిల్లాలో లాల్‌పానియా ప్రాంతంలోని లుగు పర్వత పాదాల వద్ద సీఆర్‌పీఎఫ్ భద్రతా దళాలు, స్టేట్ పోలీస్ కోబ్రా కమాండోలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో మావోయిస్టు కీలకనేత ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ ఉన్నాడు. ప్రయాగ్ ను పుచన, నాగ మాంఝీ, కరన్, లెతర అనే పేర్లతో కూడా పిలుస్తారు. ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ పై జాతీయ దర్యాప్తు సంస్థ ఇప్పటికే రూ. కోటి రివార్డ్‌ను ప్రకటించింది. ఈ ఎన్‌కౌంటర్లో చనిపోయిన 8 మందిలో అరవింద్, రామ్ మాంఝీ అనే మావోయిస్టులు ఉన్నారు. వీరిపై కూడా రూ.10 లక్షలు చొప్పున రివార్డులు ఉన్నాయి. ఈ ఎన్ కౌంటర్ తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

**ప్రయాగ్ అడ్డాగా ప్రశాంత్ హిల్స్**


కేంద్ర కమిటీ సభ్యుడైన ప్రయాగ్ మాంఝీ ముఖ్యంగా ప్రశాంత్ హిల్స్ కేంద్రంగా తన కార్యకలాపాలు నిర్వహించేవాడు. ధనాబాద్ జిల్లా తుండీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దల్ బుద అతడి స్వగ్రామం. ఝార్ఖండ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో దాదాపు 100 దాడుల్లో ఇతడి హస్తం ఉంది. ఒక్క గిరిధి జిల్లాలోనే ఇతడిపై 50 కేసులతో పాటు రూ. కోటి రివార్డ్ ఉంది. ఝార్ఖండ్‌లో అత్యధిక రివార్డ్ ఉన్న రెండో మావోయిస్టు ఇతడే. మాంఝీ కాకుండా మరో నలుగురి పైనే రూ.కోటి రివార్డులు ఉన్నాయి. ఇతడు పరస్నాథ్ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు సమాచారం అందడంతో పోలీసులు వేగులను అప్రమత్తం చేశారు. కొన్నాళ్ల క్రితం అతడిని చూడడంతో రూఢీ చేసుకొన్నారు.

**సీఆర్‌పీఎఫ్, స్టేట్ పోలీస్ సంయుక్త ఆపరేషన్..**

సోమవారం తెల్లవారుజామున సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. వీరికి లుగు హిల్స్ వద్ద మావోయిస్టులు ఎదురుపడటంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి మావోలు అడవుల్లోకి పారిపోయారు. మొత్తం 8 మృతదేహాలను స్వాధీనం చేసుకొన్నారు. వీరిలో ప్రయాగ్ ఉన్నట్లు గుర్తించారు. తాజా ఆపరేషన్ లో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ వంటి భారీ ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. 209 కోబ్రా బెటాలియన్, ఝార్ఖండ్ పోలీసులు ఆ ఆపరేషన్ లో పాల్గొన్నారు. ఈ ఏడాది ఝార్ఖండ్ లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. 2025 చివరికి రాష్ట్రాన్ని మావో రహిత రాష్ట్రంగా చేయాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకొన్నారు. 244 మంది మావోయిస్టులను రాష్ట్రంలో అరెస్టు చేశారు. పలు దళాల కమాండర్లతో కలిపి 24 మంది లొంగిపోయారు.

**ఏడాది క్రితమే ప్రయాగ్ భార్య జయా అరెస్ట్**

ప్రయాగ్ మాంఝీ భార్య జయాను గతేడాది పోలీసులు అరెస్టు చేశారు. ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నది. చికిత్స తీసుకోవడానికి వచ్చిన సమయంలో నాడు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందింది.



# అక్రమ నిర్మాణంపై చర్యలు ఉండవా?

- మహాదేవపురంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం
- నిద్రమత్తులో గాజుల రామారం సర్కిల్ అధికారులు



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్నారని, అక్రమ నిర్మాణదారులతో బేరసారాలు కుదుర్చుకుంటున్నారనే అభియోగంతో గాజుల రామారంకుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ళల్లో న్యాక్ ఇంజనీర్లను, పలువురు టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఉన్నతధికారులు విధుల నుండి తొలగించినా టౌన్ ప్లానింగ్ విభాగంలో పేరుకుపోయిన అవినీతి జాడ్యానికి అడ్డుకట్టపడలేదు. స్థానిక నాయకులతో మూలాకత్ అవుతున్న కొందరు గాజుల రామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి లేని నిర్మాణాలకు అండగా వుంటూ అందినకాడికి దండుకుంటున్నారని స్థానికంగా తీవ్ర విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి.

### సెటిల్మెంట్ శంకర్ ఎవరు?

మహాదేవపురంలో నిర్మించే ప్రతీ అక్రమ నిర్మాణం వెనుక కనిపించని సెటల్ మెంట్ శంకర్ తరహాలో ఓ వ్యక్తి ఉంటున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు! సదరు నిర్మాణదారుడికి ఉచిత సలహాలు ఇస్తూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకున్నా పర్వాలేదు అంతా నేనే చూసుకుంటా అని గంపగుత్తగా ప్యాకేజి మాట్లాడుకుని తనకున్న రాజకీయ పరిచయాలతో అధికారులను సైతం తన కనుసైగలతో నియంత్రిస్తున్నాడని వినికిడి.ఆ సెటిల్ మెంట్ శంకర్ లా వ్యవహారిస్తున్న వ్యక్తి బిల్డింగ్ నిర్మాణదారుడి బంధువుని వినికిడి!

### కార్పొరేటర్ ఖ్యాతికి మచ్చ!

మహాదేవపురం లోని నవీన్ వైన్స్ సమీపంలో ఎలాంటి అనుమతి లేకుండా జీ +4 నిర్మాణం చేపడుతూ సదరు నిర్మాణదారుడు స్థానిక ప్రజా ప్రతినిధి పేరు చేయడగొట్టేలా వ్యవహారిస్తున్నారు!నియోజకవర్గంలోనే మచ్చలేని నేతగా పేరుగాంచిన గాజులరామరం కార్పొరేటర్ పేరుకు మహాదేవపురం లో అక్రమ నిర్మాణం చేస్తున్న కొందరు వ్యక్తులు మచ్చ తెచ్చేలా వ్యవహారిచడంతోపాటు మాకు అన్న తెలుసు. మాకు ఏ ప్రభుత్వ అనుమతి అవసరం లేదు అని బహిరంగంగా మాట్లాడుతుండటంతో ప్రజా ప్రతినిదే ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహారిస్తున్నాడా అనే చర్చ డివిజన్ లో మొదలైంది!

# రజతోత్సవ వేడుకకు తరలిరావాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్ర మంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, మురళీ యాదవ్, రవికాంత్ పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని భూమిరెడ్డి కాలనీ వాసులు సుంకరి వెంకటేష్ కు సోమవారం సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.45,000ల ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. కావున నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి అందజేశారు.



# ప్రభుత్వ భూములను కాపాడండి

## సీసీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరీముల్లాకి కుత్బుల్లాపూర్ లోని ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో గాజులరామారం సర్వేనెంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాని ఆపకపోవడం వల్లే తాజాగా కబ్జాదారులు సర్వేనెంబర్ 354 లో ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లు వేసి కబ్జా చేశారన్నారు. ఈ కబ్జాలపై ఇప్పటికీ అనేక కథనాలు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు వాటిపైన స్పందించకపోవడం దురదృష్టకరమని తెలిపారు. వెంటనే ఆ ప్రభుత్వ భూములను కాపాడాలని లేకపోతే వచ్చే వారం లోపు ఈ అంశం పైన జిల్లా కలెక్టర్ హైడ్రా కమిషనర్ కి సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య,కార్తికులు పాల్గొన్నారు.

# నేడే ఇంటర్ ఫలితాలు

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**కలంజ్యోతి, ఆందోల్:** మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల మార్కులు ఎలా వస్తాయోనని కొంత టెన్షన్లో ఉన్నారు. ఏది ఏమైనా ఇంటర్ ఫలితాలను తొందరగా విడుదల చేస్తుండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

**కలంజ్యోతి, నర్సాపూర్:** శివంపేట మండలంలోని 9 గ్రామాలకు వెళ్లే చెరువు కట్ట రోడ్డు మరమ్మత్తు పనులకు మెదక్ జిల్లా తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సోమవారం శ్రీకారం చుట్టారు. శివంపేట మండల కేంద్రం నుంచి పిలుట్ల,రత్నాపూర్,కొత్తపేట్, లింగోజిగూడ,అల్లీపూర్,తాళ్లపల్లి గడ్డ,నాను తండా, బిఖ్య తండా, రెడ్యాతండాలకు వెళ్లాలంటే పెద్ద చెరువు కట్ట నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఒక కిలోమీటర్ వరకు ఈ చెరువు కట్ట పూర్తిగా గుంతల మయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫలితంగా ప్రయాణికులు భారీ సంఖ్యలో గాయాల పాలై మంచాన బారిన పడుతున్నారు. విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా రూ.2 లక్షల తన సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులను ప్రారంభించారు. ట్రాక్టర్ల ద్వారా డస్ట్, కంకర చిప్స్ తెప్పించి రోడ్డు మరమ్మత్తు చేయించడంతో ఆయా గ్రామాల ప్రజలు రైతులు పబ్బా మహేష్ గుప్తాను ఘనంగా సన్మానించారు.



# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో బ్లాక్ చౌరస్తా వద్ద అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విశ్వకర్మ కూటిర పరిశ్రమలకు 10హెచ్ పీ వరకు ఉన్న విద్యుత్ సబ్సిడీని రేవంతరెడ్డి 25 హెచ్ పీ వరకు సవరించి యూనిట్ కు అదే ధర రూ.4 ఉంచినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో మండల ఆధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి , అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, మంద నాంపల్లి గౌడ్,శ్రీనివాస్, ఇమామ్,తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ కల్చర్ ప్రమాదకరం

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

### డ్రగ్స్ పై జేఏసీ, మహిళా సంఘాల పోరుయాత్ర




**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** డ్రగ్స్ కల్చర్ పట్టణాల నుంచి పల్లెలకు వ్యాపించడం ఆందోళన కలిగించే అంశమని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ పై జేఏసీ, మహిళా సంఘాల పోరుయాత్రను ఆయన ప్రారంభించారు. మండలంలోని మాణిక్యాపూర్, గాంధీనగర్, రత్నగిరి, వంగర రంగయ్య పల్లి, గ్రామాలలో జేఏసీ, మహిళా సంఘాలు చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాణిక్యాపూర్ లో సోమవారం ప్రారంభించారు. ఏప్రిల్ 21 నుంచి 5 రోజుల పాటు మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల నియంత్రణ కోల్పోయి, మంచి, చెడు విచక్షణ కోల్పోతారని అన్నారు. ప్రజలు మేల్కొని డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. యువత డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగు లు లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని అన్నారు. అంతకుముందు ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ.. డ్రగ్స్ అతి తక్కువ సమయంలో ఎక్కువగా వ్యాపించిందని, యువతలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా హై స్కూల్ విద్యార్థుల నుంచి ఇంటర్ విద్యార్థుల వరకు డ్రగ్స్ కల్చర్ వ్యాపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ముక్కెర రాజు, ఏపీఎం దేవానంద్, మాజీ ఎంపిటిసి గోపి శర్మ, ఆనందం, ప్రవీణ్, మురళి, ఏదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, బేరే యాదగిరి, గాండ్ల పద్మ, మేకల వీరన్న యాదవ్, బొలిశెట్టి శివయ్య, కేడం లింగమూర్తి, అనుమాండ్ల విద్యాసాగర్, సిడిపిఓ స్వరూప, మహిళా సంఘాల సభ్యులు, వివోలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే అక్రిడేషన్ కార్డులు

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

### జర్నలిస్టుల సంక్షేమం విషయంలో తగ్గేదే లే

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు త్వరలోనే జారీ చేయనున్నట్టు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను ప్రెస్ అకాడమీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేసేదిలేదని, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అంశంపై ప్రభుత్వంతో చర్చించామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా పోరాడి సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్ , సాయిలు సాగర్, యాదగిరి, కొండ కింది మాధవరెడ్డి,మోహన్, ధర్వేష్ ,రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి

## జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మెట్పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్, ముత్యంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలన్నారు. ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ రూ.2320, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ రూ.2300 ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ పిడి రఘువరన్, ఎంపీడీవో ఎమ్మార్వో శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## బంగారు భవిష్యత్ లక్ష్యంగా

# ముందుకుసాగుదాం

- జపాన్ వ్యాపారవేత్తలకు సీఎం రేవంత్ పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- కొత్త ఆవిష్కరణలకు కలిసి పని చేద్దాం
- ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

**కలంజ్యోతి, హైదరాబాద్** : తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పని చేద్దామని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో పాలు పంచుకున్నది. ఇందులో వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారికి వివరించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్ పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. హైదరాబాద్‌కు వచ్చి అక్కడ జపాన్ ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవాలని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.





## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల

# పరిష్కారానికి చర్యలు

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల:** గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.



# ప్రతి గింజనూ కొంటాం

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్:** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వలసిన అవసరం లేదని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు డైరెక్టర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకే తమ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. అకాల వర్షం వల్ల రైతులకు ఇబ్బందులు కలిగాయని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలో ఎక్కడ రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు తో పాటు డైరెక్టర్లు నాయకులు రైతులు పాల్గొన్నారు.



# రోగులకు పండ్ల పంపిణీ

**కలంజ్యోతి, మల్యాల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంజుల పెళ్లిరోజు సందర్భంగ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మంద నాంపల్లి గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి , అల్లూరి రాజేశ్వర్ రెడ్డి , కాటిపల్లి శ్రీనివాస్ , మారుతి , నల్ల మల్లేశం , సాయి తదితరులు పాల్గొన్నారు .



## పోషన్ పక్వాడ అవగాహన సదస్సు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ముల్కనూర్ గ్రామ హోమియో హాస్పిటల్ ఆధ్వర్యంలో యోగా న్యూట్రిషన్ పోషన్ పక్వాడ అవగాహన సదస్సు సోమవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. బాలికలకు ముల్కనూర్ హోమియోపతీ డాక్టర్ ఆర్. సరిత యోగ, పోషన్ పక్వాడ న్యూట్రిషన్ గురించి వివరించారు. ప్రతిరోజు శుభ్రమైన ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు, పాలు, పండ్లు, ఎగ్స్, ఐరన్ ఫుడ్ తో పాటుగా రాగి జావా తీసుకుని రక్తహీనత రాకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ పి. జ్యోతి పిఈటి శారద, యోగ శిక్షకులు సి.హెచ్ రవళి, ఎస్.చంటి, సురేష్, హోమియో వైద్యశాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది కవిత, సరళ పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

**కలంజ్యోతి, మల్యాల :** రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మల్యాల మండలంలోని ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతి మండలం నుంచి ప్రైమరీ, హై స్కూల్ విద్యార్థులు 50 మందిని ఎంపిక చేసి జిల్లా కేంద్రంలోని డీసీఈబీ కార్యాలయంలో క్విజ్ పోటీలు నిర్వహించగా.. నూకపల్లి, మద్దుట్ల ప్రైమరీ స్కూల్ స్టూడెంట్స్ హిమ, హరిప్రియ, హిమవర్ష లు ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాము, డిసిఈబి సెక్రటరీ మురళీ మోహన చారి, సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, సెక్రటేరియన్ రాజేష్, ఎంఈఓ జైసింహారావు పాల్గొన్నారు.

## వడదెబ్బతో యాచకురాలి మృతి



**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టు వద్ద ఓ గుర్తుతెలియని యాచకురాలు వడదెబ్బతో మృతి చెందింది. గుట్ట కింద బిక్షాటన చేస్తున్న దాదాపు 55 ఏళ్ల వయసు గల మహిళ స్థానిక తోకల నారాయణకు చెందిన స్లాబ్ కింద మృతి చెందినట్లు గమనించిన పారిశుద్ధ్య సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బ్లూ కోర్టు సిబ్బంది మధుసూదన్ రెడ్డి చేరుకుని మృతదేహం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రూ.1,65,409

## కొండగట్టు ఇరుముడుల ఆదాయం



**కలం జ్యోతి , మల్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న జయంతి సందర్బంగా దీక్ష స్వాముల ద్వారా వచ్చిన ముడుపులు సోమవారం దేవస్థాన ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో విప్పారు. వాటి ద్వారా రూ.1,65,409ల ఆదాయం సమాకూరినట్టు వెల్లడించారు. పర్యవేక్షణ అధికారిగా రాజమౌళి, పరిశీలకులు జగిత్యాల డివిజన్ పర్యవేక్షకులు సునీల్ కుమార్, చంద్ర శేఖర్, హరిహరనాథ్, ఏఎస్సై, హోమ్ గార్డ్స్ , లలిత సేవ సమితి వారు పాల్గొన్నారు .**




## భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం బీర్పూర్ లో ఘనంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్.. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడారు. కుల మతా లకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్క ర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమే ప్రతి ఒక్కరూ దేశంపై అవగాహన పెంపొందించుకోవాల న్నారు. అ హింసయు తంగా దేశ స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదేళ్లు టీఆర్ఎస్ కు అధికారం ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు విస్మరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ యాదవ్, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్ , మాజీ



ఎంపీపీ జితేందర్ యాదవ్, సారంగపూర్ మండల అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి మహంకాళి రాజన్న, నరసింహులు, రాజిరెడ్డి, తిరుపతి, లక్ష్మణ్, అఖిల్, బీరం రాజేష్, స్వామి రెడ్డి పాల్గొన్నారు.



# కఠోరంగా శ్రమించాలి

హీరోయిన్‌గా కెరీర్‌ని సాగించడం తేలిక కాదని.. దానికి కఠోర శ్రమ చేయాలని మాళవిక తెలిపింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘హీరోయిన్ గా కొనసాగాలంటే కడుపు మాడ్చుకోవాలి. జిమ్‌లో గంటల తరబడి గడపాలి. హీరోయిన్‌ని ఎంచుకోవడంలో ఒక్కో ఇండస్ట్రీదీ ఒక్కో అభిరుచి. బాలీవుడ్‌లో సన్నగా ఉండాలి. సౌత్ సినిమా అంటే బొద్దుగా ఉండాలి. రెండు ఆఫర్లూ ఒకేసారి వస్తే ఏదో ఒకటి వదులుకోవాల్సిందే’ అని చెప్పింది. ‘కెరీర్ తొలి నాళ్లల్లో ఫిజిక్ విషయంలో గందరగోళానికి గురయ్యా, బొద్దుగా ఉండాలా? సన్నగా ఉండాలా? అనే ప్రశ్నలు నెలలపాటు నన్ను వెంటాడాయ్. మెల్లగా పరిస్థితులు అర్థమయ్యాయి. దాంతో ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని నిర్ణయించుకున్నా’ అని తెలిపింది మాళవిక.